# సత్యవాక్యం

# The Word of Truth

## క్రైస్తవ మాసపత్రిక

OCTOBER - 2010

సంవత్సర చందా రూ. 50/-

## సత్యవాణి - క్రీస్తు సంఘము
## బైబిలు లెక్చర్‌షిప్

| | | |
|---|---|---|
| సమయం | : | 2010 అక్టోబరు 24 నుండి 28 వరకు |
| ఉదయం | : | 10 గంటలకు |
| మధ్యాహ్నం | : | 3.00 గంటలకు |
| రాత్రి: | | 7.00 గంటలకు |
| స్థలము | : | సత్యవాణి - క్రీస్తు సంఘము<br>7-9-35, సాంబమూర్తి వీధి<br>రామారావు పేట,<br>కాకినాడ - 533 004 |
| ప్రసంగీకులు | : | అమెరికా, ఇండియా దేశ సువార్తికులు |
| అంశము | : | "You Can be Sure" |

మీరు తప్పక రండి, భోజన వసతులు ఉచితం. మీరు, మీ సంఘస్థులు తప్పక వచ్చి ఆత్మీయ మేలు పొందండి. మీకు మా హృదయపూర్వక స్వాగతం.

వందనములతో
Bro రిక్కీ గూటం
Bro జాషువా గూటం

ఫోన్ నెంబర్ : 0884- 2363722, 2363697

# సత్యవాక్కు

# THE WORD OF TRUTH


P.o. Box -80, Kakinada, A.P. 533 001
Ph : 0884 - 2363722

Editor :
**Joshua Gootam**


*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి - 31 | అక్టోబరు - 2010 | సంచిక -3


## ప్రార్థన ఎప్పుడు చేయాలి ?

( When should one pray ? )

గత పాఠంలో ప్రార్థనను గూర్చి కొంత తెలిసికొన్నాము. క్రైస్తవుడైన ప్రతివాడు ప్రార్థన జీవితాన్ని జీవించాలి. మన అవసరాల కొలదీ ప్రార్థించుదము. మనం ఆశీర్వదించబడిన కొలదీ ప్రార్థనలో దేవునితో సంభాషించుదము. అయితే ఎంత తరుచుగా మనం ప్రార్థన చేయాలి? దినంలో ఎప్పుడెప్పుడు ప్రార్థన చేయాలి? తెలిసికొందాము.

మనం ఎడతెగక ప్రార్థన చేయాలి. "నిరీక్షణ గలవారై సంతోషించుచు శ్రమయందు ఓర్పు గలవారై, ప్రార్థనలయందు పట్టుదల కలిగియుండుడి" యని (రోమా 12:12) లో వ్రాయబడియున్నది. "ప్రార్థన యందు నిలకడగా ఉండి కృతజ్ఞత గలవారై దానియందు మెలకువగా యుండుడి" యని కొలస్స4:2 చెప్పుచున్నది. "యెడతెగక ప్రార్థన చేయుడి; ప్రతి విషయమునందు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి; ఈలాగు చేయుట యేసు క్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము" అని 1 థెస్స 5:17-18లో వ్రాయబడియున్నది. ఒకడు దినమంతా

ప్రార్ధన చేస్తూనే యుండాలని ఈ లేఖన భాగముల ఉద్దేశ్యము కాదు. లూకా 11:1 లో "యేసు యొక చోట ప్రార్ధన చేయుచుండెను. ప్రార్ధన చేయుట చాలించిన తరువాత... " అని వ్రాయబడియున్నది. మనం తరుచు ప్రార్ధించాలి; నిర్ణీత సమయాల్లో ప్రార్ధించాలి, ఎల్లవేళల ప్రార్ధించే మనస్సు కలిగి యుండాలి. కీర్తన 55:17 లో "సాయంకాలమున ఉదయమున, మధ్యాహ్నమున నేను ధ్యానించుచు మొర్ర పెట్టుకొందును. ఆయన నా ప్రార్ధన నాలకించును" అని వ్రాయబడి యున్నది.

ఉదయమున పడకనుండి లేవగానే ప్రార్ధించండి. భోజనమునకు ముందు ప్రార్ధించండి. "దీనులు భోజనము చేసి తృప్తి పొందెదరు. యెహోవాను వెదకు వారు ఆయనను స్తుతించెదరు.. భూమి మీద వర్ధిల్లుచున్నవారందరు అన్న పానములు పుచ్చుకొనుచు నమస్కారము చేసెదరు" అని 22వ దా. కీర్తనలో వ్రాయబడి యున్నది (కీర్తన 22:26,29). నిర్ణీత సమయాల్లో ప్రార్ధించుట అలవాటు చేసుకొనుట మంచిది. కుటుంబముతో కలిసి ప్రార్ధించే కుటుంబము, కలిసి మెలిసి యుంటాది. రాత్రి పండు కొనక ముందు ప్రార్ధించండి. "నా మంచము మీద నిన్ను జ్ఞాపకము చేసికొని రాత్రి జాముల యందు నిన్ను ధ్యానించునప్పుడు క్రొవ్వు మెదడు నాకు దొరకినట్లు నా ప్రాణము తృప్తిపొందు చున్నది" యని దావీదు పలికాడు (కీర్తన 63:4,5).

మీరు సంతోషముగా యున్నప్పుడు ప్రార్ధించండి; దుఃఖములో యున్నప్పుడు ప్రార్ధించండి; నిరుత్సాహము గా యున్నప్పుడు ప్రార్ధించండి; బాధింపబడు చున్నప్పుడు ప్రార్ధించండి, అన్నివేళలా ప్రార్ధించుట అలవాటయ్యే వరకు ప్రార్ధించండి.

యేసు ప్రభువు గొప్ప ప్రార్ధనా పరులు; "ఆయన పెందలకడనే లేచి ఇంకను చాల చీకటి యుండగానే బయలు దేరి, అరణ్య ప్రదేశమునకు వెళ్లి అక్కడ ప్రార్ధన చేయుచుండెను" (మార్కు 1:35). "ఆదినముల యందు ఆయన ప్రార్ధన చేయుటకు కొండకు వెళ్లి దేవుని ప్రార్ధించుట యందు రాత్రి గడిపెను" అని లూకా6:12 లో వ్రాయబడి యున్నది. యోహాను సువార్త 17వ అధ్యాయములో యేసు ప్రభువు చేసిన అసలైన ప్రార్ధన వ్రాయబడి యున్నది.

యేసు ప్రభువు బాప్తిస్మము పొందగానే ప్రార్ధించెను (లూకా 3:21).ఆయన అనేక రోగులను స్వస్థపరచిన తరువాత "ప్రార్ధన చేయుటకు అరణ్యములోనికి వెళ్లుచుండెను" (లూకా 5:16). ఆయన పేతురును యోహానును యాకోబును వెంట బెట్టుకొని ప్రార్ధన చేయుటకు ఒక కొండ యెక్కెను. అక్కడ

రూపాంతరము పొందెను (9:28,29). ఆయన సిలువ వేయబడక ముందు గెత్సమనే వనములో ప్రార్థన చేయుచు రాత్రిగడిపెను (మత్తయి 26:36–44).

ఆదిమ క్రీస్తు సంఘము ప్రార్థన పూర్వకమైన వారు. "వారు అపొస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టెవిరుచుట యందును, ప్రార్థన చేయుట యందును ఎడతెగక యుండిరి" (అపొ.కా. 2:47). పేతురు యోహానులు నజరేయుడైన యేసుక్రీస్తని మానవుల రక్షకుడని బోధించుచుండగా యూదుల ప్రధాన యాజకులును పెద్దలును వారిని పిలిపించి "ఇక మీదట ఈ నామమును బట్టి యే మనుష్యులతో నైనను మాటలాడ కూడదని" వారిని బెదిరించిరి. అయితే వారు వచ్చి ఈ సంగతులను సంఘమునకు తెలియజేయగా సంఘమంతయు కలిసి ప్రార్థించిరి. "ప్రభువా ఈ సమయమందు వారి బెదిరింపులు చూచి, రోగులను స్వస్థ పరచుటకును నీ పరిశుద్ధసేవకుడైన యేసు నామము ద్వారా సూచక క్రియలను మహాత్కార్యములను చేయుటకు నీచెయ్యి చాచి యుండగా, నీ దాసులు బహుధైర్యముగా నీ వాక్యమును బోధించునట్లు అనుగ్రహిం చుము. వారు ప్రార్థన చేయగానే వారు కూడి యున్న చోటు కంపించెను; అప్పుడు వారందరు పరిశుద్ధాత్మతో నిండిన వారై దేవుని వాక్యమును ధైర్యముగా బోధించిరి" (అపొ.కా. 4:13–31).

దాదాపు అదేకాలమందు రాజైన హేరోదు అపొస్తలుడైన యాకోబును ఖడ్గముతో చంపించెను, ఇది యూదుల కిష్టమైన కార్యమని తెలిసికొని పేతురును కూడ పట్టుకొనెను. పేతురు చెరసాలలో ఉంచబడెను, సంఘమయితే అతని కొరకు అత్యాసక్తితో దేవునికి ప్రార్థన చేయుచుం డెను. ప్రభువు ఆశ్చర్యరీతిగా ఆ రాత్రి పేతురును చెరసాల నుండి విడిపించెను (అపొ.కా. 12:1–12).

క్రీస్తును గూర్చిన సువార్త ప్రకటించు చున్నందున ఫిలిప్పయి పట్టణస్థులు పౌలు, సీలాలను పట్టుకొని వారి కాళ్లకు బొండ వేసి బిగించిరి. అయితే మధ్యరాత్రి వేళ పౌలును సీలయు దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచుండిరి. ఖయిదీలు వినుచుండిరి (అపొ.కా. 16:19–25). ఈ రీతిగా ఆదిమ సంఘము సుఖ దుఃఖముల యందు, శ్రమల యందు ప్రార్థన చేసి క్రీస్తు కొరకు గొప్ప ఫలితములను పొందినట్లు మనము చూడగలము. నేటి క్రీస్తు సంఘములు కూడ గొప్ప ప్రార్థన సంఘములుగా తయారుకావాలి. అప్పుడు ఆయన కొరకు గొప్ప కార్యములను సాధించగలము.

బైబిలులో మనం కనుగొను గొప్ప విశ్వాస వీరులందరు గొప్ప ప్రార్థన పరులే.

అబ్రాహాము, దావీదు, మోషే, హన్నా, నెహెమ్యా మొదలగు వారు గొప్ప ప్రార్థన జీవితాన్ని గడిపినవారు. దావీదు వ్రాసిన కీర్తనలు అనేకములు ప్రార్థన గీతములే. యెహోవా, నాకు రక్షణ కర్తవగు దేవా, రాత్రివేళ నేను నీ సన్నిధిని మొఱ్ఱపెట్టునాడు నా ప్రార్థన నీ సన్నిధి చేరును గాక. నామొఱ్ఱకు చెవి యొగ్గుము, నేను ఆపదలలో నిండియున్నాను" అని అతడు ప్రార్థించాడు (కీర్తన 88:1-3).

- శ్రమలలో యుండగా దావీదు ఇట్లు ప్రార్థించాడు : "యెహోవా నేను దీనుడను, దరిద్రుడను, చెవియొగ్గి నాకుత్తర మిమ్ము..... ప్రభువా, దినమెల్ల నీ కొరకు మొఱ్ఱ పెట్టుచున్నాను నన్ను కరుణింపుము... ప్రభువా , నీవు దయాళు డవు క్షమించుటకు సిద్ధమైన మనస్సు గలవాడవు. నీకు మొఱ్ఱ పెట్టు వారందరి యెడల కృపాతిశయము గలవాడవు .... ప్రభువా నీవు మహాత్మ్యము గలవాడవు , ఆశ్చర్యకార్యములు చేయువాడవు. నీవే అద్వితీయుడవు. ప్రభువా దేవతలలో నీవంటి వాడెవడును లేడు. నీ కార్యములకు సాటియైన కార్యములు లేవు.... నా పూర్ణహృదయముతో నేను నీకు కృతాజ్ఞతాస్తుతులు చెల్లించెదను నీ నామమును నిత్యము మహిమ పరచెదను" (86వ దా. కీర్తన).

అద్వితీయ సత్యదేవుని ఏకైక కుమారుడైన యేసు ప్రభువునందు విశ్వాస ముంచి, నీ పాపముల విషయమై మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొంది ఆయన కుటుంబములో ఒక సభ్యునిగ ప్రవేశించుము. అప్పుడు పరలోక మందున్న దేవుడు నీ తండ్రి యగును. ఆయనను ప్రార్థించే తరుణము నీకును లభ్యమగును !!

మీరు సత్యవాక్కు సాలు చందా చెల్లించారా? లేదా
ఇప్పుడే 50/- రూ॥లు పంపించి మీ పత్రిక
కొనసాగించుకొనండి. క్రొత్తవారిని చేర్పించండి.
- ఎడిటర్

# ప్రవచనముల నుండి రుజువు

## (Evidence from Prophecy)

ఇవ్వటి వరకు బైబిలు నుండిగాక వేరే నమ్మదగిన చారిత్రాత్మక రుజువుల నుండి యేసుక్రీస్తు బేత్లెహేములో జన్మించెనని, నజరేతులో పెరిగెనని, ఆయన జ్ఞానోపదేశకుడు, అద్భుత కారుడని, అనేక జనములు ఆయన వైపు ఆకర్షింపబడ్డారని, పొంతి పిలాతు చేతిలో ఆయన సిలువ మరణము నొందెనని, లేఖనముల ప్రకారము ఆయన మూడవ దినమున మృతిని జయించి తిరిగి లేచెనని గమనిం చాము.

ఈ పాఠములో మెస్సీయను సూచించు కొన్ని పాతనిబంధన ప్రవచనములను గమనించి ఆయనను సవిస్తరముగ వర్ణించుదాము. ఈ లేఖనములు. "మెస్సీయను గూర్చిన ప్రవచనములు' అని పిలువబడ్డాయి.

హెబ్రీ పదమైన 'మెస్సీయ'కు అభిషిక్తుడని యర్థము. అంటే ఆయన నిజమైన రాజుగా దేవునిచే అభిషేకించ బడిన వాడని యర్థము. క్రీస్తు అను గ్రీకుపదము కూడ అదే అర్థాన్ని కలిగియున్నది.

పాత నిబంధనలో 300 కంటే పైగా యున్న ప్రవచనములను యేసు క్రీస్తు నెరవేర్చినట్లు క్రొత్త నిబంధనలో చెప్పబడియున్నది. ఈ ప్రవచనముల ద్వారా జస్టిన్ మార్టిన్ యొక్క ఆత్మ వెలిగించబడింది. నిజనికి శతాబ్దముల తరబడి స్త్రీ,పురుషుల యొక్క ఆత్మలు వెలిగించబడు చున్నాయి.

దిగువ పేరాలలో ఆ 300 పైగాయున్న వాటిలో 65 ప్రవచనములను గూర్చి చూద్దాం. పాతనిబంధనలో చెప్పబడిన ప్రవచనము, క్రొత్త నిబంధనలో దాని నెరవేర్పు యొక్క రిఫరెన్సులుకూడ ఇయ్యబడియున్నవి.

మెస్సీయను గూర్చి కొన్ని ప్రవచనములు ఆయన రక్త సంబంధాన్ని తెలియజేస్తాయి.

ఆయన హవ్వకు (స్త్రీకి) జన్మించి సర్పము యొక్క తలచితుక గొట్టును (ఆది.కా. 3:15; గలతీ 4:4; మత్త 1:20).

ఆయన అబ్రహాము సంతతి నుండి వచ్చును (ఆది.కా. 22:18; మత్త 1:1; గతీ 3:16). ఆయన ఇస్సాకు సంతానము (ఆది.కా. 21:21; 17:19; లూకా 3:23,34; 3:16). యాకోబు సంతానము (ఆది.కా. 35:10-12; లూకా 3:23,34), యూదా సంతానము (ఆది.కా. 49:10;

లూకా 3:23,33), ఆయన దావీదు సంతతివాడు (యిర్మీ 23:5;2 సమూ 7:12-16; కీర్తన 132:11; లూకా 3:23,31).

మెస్సీయ యొక్క వంశమును ప్రవక్తలు తరములవారీగ మనకు తెలియ జేసారు. అబ్రాహాముకు 8 మంది కుమారులుండిరి గాని, మెస్సీయ మాత్రము ఇస్సాకు ద్వారా కలుగును. ఇస్సాకుకు ఇద్దరు కుమారులుండిరి, ఏశావు, యాకోబు, గాని మెస్సీయ యాకోబు ద్వారా కలుగును. యాకోబుకు 12 మంది కుమారులుండిరి వారిలో యూదా వంశము ద్వారా మెస్సీయ జన్మించునని ఏర్పాటు చేయబడినది. యూదా గోత్రములో మెస్సీయ జన్మించునని ఏర్పాటు చేయబడినది. యూదా గోత్రములో మెస్సీయ యెష్షయి, దావీదుల వంశము ద్వారా కలుగును.

**ప్రవక్త యాజకుడు, రాజు :**

మెస్సీయ మోషేవలె ప్రవక్తయై యుండునని కొన్ని పాత నిబంధన ప్రవచనములు చెప్పాయి (ద్వితీ 8:18; మత్త 21:11; లూకా 7:16; యోహాను 4:19; 6:14; 7:40). ఆయన పరిశుద్ధాత్మాచే అభిషేకింపబడునని ప్రవచింపబడెను. (కీర్త 45:7; యెషయా 11:2;61:1-2; మత్తయి 3:16; లూకా 4:15-21; 43). ఆయన మెల్కీసెదెకుక్రమములో యున్న ప్రవక్త, యాజకుడు మరియు రాజు. ఆయన బాధనొందు దేవుని సేవకుడు మరియు అన్యజనులను యూదులను కూడ విమోచించును (యెషయా 42:1-4; మత్తయి 12:18-21).

**ఆయన జనన సందర్భములు :**

మెస్సీయ నిర్దేశించబడిన సమయములో వచ్చును (ఆది.కా. 49:10; దానియే 9:24-25; లూకా 2:1). ఆయన ఒక కన్యకు జన్మించును (యెష 7:14; మత్తయి 1:18-25). ఆయన బేత్లెహేములో జన్మించును (మీకా 5:2; మత్త 2:1; లూకా 2:5,6). రాజులు ఆయనకు బహుమానములు తెత్తురు (కీర్తన 72:10; యెష 60:6; మత్త 2:1-11). అమాయకులైన పసిబిడ్డల హత్యకాండమువలన దేశమంతటిలోను రోదనయుండును (యిర్మీ 31:15; మత్తయి 2:16:18).

**ఆయన పరిచర్య :**

మెస్సీయ పరిచర్యకు ముందు మార్గమును సరాళము చేయుటకు అరణ్యములో ఎలుగెత్తు ఒక దూత పంపబడును: "యెహోవాకు మార్గము సిద్ధపరచుడి" (యెషయా 40:3; మలాకీ 3:1; లూకా 1:17 మత్తయి 3:1,2).

ఆయన పరిచర్య గలిలయలో ప్రారంభమగును (యెష 9:1,2; మత్తయి 4:12, 10-23).

ఆయన ఉపమానముల ద్వారా బోధించును (కీర్తన 78:2; మత్తయి 13:34-35). ఆయన అద్భుతములు చేయును (యెష 35:5-6; మత్తయి 9:35;; 11: 4-6; యెషయా 11:47). చెవిటివారు విందురు, గ్రుడ్డివారు చూతురు (యెష 29:19; మత్త 11:4-5).ఆయన గాడిదపిల్ల నెక్కి రక్షణను తెస్తు యెరూషలేములో ప్రవేశించును (జెకర్యా 9:9; మత్త 21:1-5; లూకా 19:36-37). ఆయన దేవాలయములో ప్రవేశించును (హగ్గయి 2:7-9; మలాకీ 3:1; మత్తయి 21:12). దేవాలయమును గూర్చిన తన ఆసక్తిని కనబరచును (కీర్త 69:9; యెహాను 2:15-17).

**ఆయన దైవత్వము :**

మెస్సీయ నిత్యత్వము నుండి వచ్చును (మీకా 5:2; యెష 9:6,7; 41:4; 48:12; కొలస్స 1:17; యోహాను 1:1,2; 8:45; 17:5,24) ఆయన ఇమ్మాను యేలనబడును, అనగా మన న్యాయాధిపతియై యుండును. (యెష 33:22; యోహాను 5:30).

**ఆయన తిరస్కరింపబడుట :**

ఆయన తన స్వకీయులచే నిరాకరించబడును (కీర్తన 69:8; యెష 53:3; యోహాను 1:11; 7:5,48).

ఆయన యూదులకు తగులు రాయి వలెను అభ్యంతరము కలిగించు బండగాను వుండును (యెష 8:14; 28:16; రోమా 9:32) గాని అన్యజనులకు వెలుగుగా యుండును (యెష 60:3; అపొ.కా. 13: 47-48).

ఆయన నిష్కారణముగా ద్వేషింప బడును (కీర్తన 69:4; యెష 49:7; యోహాను 48; 15:25).

ఆయనఅధికారులచే నిరాకరింప బడును (కీర్త 118: 22; మత్త 21:42; యోహాను7:48) మిత్రునిచే అప్పగింప బడును. (కీర్త 41:9; 55:12, 14; మత్తయి 10:4; యోహాను 13:18,21).

ఆయన శిష్యులాయన నుండి పారిపోతురు (జెకర్యా 13:7; మత్త 26:31-56; మార్కు 14:50). ముప్పది వెండినాణెముల కాయన అప్పగింప బడును. (జెకర్యా 11:12; మత్త 26: 15). ఆ ధనముతో కుమ్మరి వాని పొలము కొనబడును (జెకర్యా 11:13; మత్త 27:5-7).

ఆయనపై అబద్ధ సాక్షులునిందలు వెూపుట (కీర్త 35:11; మత్తయి 28:59-61)అయినను ఆయనతెరునోరువకుండుట (యెష— 53:7; మత్తయి 27:12-19).తన వీపు మీద చెంపల మీద గుద్దులు గుద్దుట (యెష 50:6; మికా 5:1; మత్త 26:67; 27-30). ముఖము మీద ఉమ్మి వేయ బడుట (యెష 50:6; మత్తయి 26:67, 27-30). ఆయన హేళన చేయబడుట (కీర్త;22:7-8; మత్త 27:31,

39-44) కొట్టబడుట (కీర్త 50:6; మత్త 26:67; 27:26,30) ఆయన గాయపరచబడుట, నలుగ గొట్టబడుట (యెష 53:5; మత్త 27:26) మరియు సిలువభారము వలన ఆయన తొట్రిల్లుట (కీర్త 109 : 24,25; యోహాను 19:17; లూకా 23:26).

**సిలువ మరణం :**

ఆయన మ్రానున వ్రేలాడదీయబడును (ద్వితీ 21:13; గలతీ 3:13). ఆయన కాళ్లు చేతులు గ్రుచ్చబడును (కీర్త 22:16; జెకర్యా 12:10; లూకా 23:33; యెహాను 19:18, 37:20:25). అయినను ఆయన ఎముకలలో ఒకటి కూడ విరవబడదు (నిర్గమ 12:46; కీర్త 34:20; యోహాను 19:33-36). ఆయన దప్పిగొనును (కీర్త 22:15; 69:21; మత్తయి 27:34). నాదేవా నా దేవా నన్నేల చేయి విడిచితివని ఆయన అరచును (కీర్త 22:1; మత్త 27:46). ఆయన తన ఆత్మను దేవుని కప్పగించుట (కీర్తన 31:5; లూకా 23:46). ఆయన ప్రక్కలో పొడువ బడును (కీర్త 22:14; జెకర్యా 12:10; యోహాను 19:34), ఆయన అతిక్రమము చేయు వారితో ఎంచబడుట (యెష 53:12; మత్తయి 27:38; లూకా 23:32-33). అయినను ఆయన అనేకుల పాపములను భరించును (యెష 53:12; లూకా 23:34). ఆయన ప్రియులు మిత్రులు దూరమున నిలుతురు (కీర్త 38:115 లూకా 23:49). ప్రజలు తమ తలలాడింతురు (కీర్త 2:27; 109:25; మత్త 27:39) ఆయన వైపు చూతురు (కీర్త 22:17; లూకా 23:35). మధ్యాహ్నపు వేళ చీకటి కమ్ముట (ఆమోసు 8:9; మత్త 27:45), ఆయన వస్త్రముల కొరకు చీటీలు వేసుకొని పంచుకొందురు (కీర్త 22:18; యోహాను 19:23,24).

**ఆయన సమాధి పునరుత్థానములు:**

ఆయన ధనవంతులతో పాతిపెట్టబడుట (యెష 53:9; మత్త 27: 57-60). ఆయన శరీరము కుళ్లుపట్టదు (కీర్తన16:10; అపొ.కా 2:31). ఆయన మృతులలో నుండి లేపబడును (కీర్తన 2:7; 16:10; అపొ.కా. 2:27-32). ఆయన పైకి ఎత్తబడును (కీర్తన 28:18; లూకా 24:51; అపొ.కా. 1o9). దేవుని కుడిపార్శ్వమున కూర్చుండును (కీర్తన 110:1; హెబ్రీ 1:3). అతి క్రమము చేయువారిని గూర్చి విజ్ఞాపన చేయును (యెష 53:12; రోమా 8:34).

**ఇదంతా ఒక ఏక్సిడెంటా ?**

యేసు నెరవేర్చిన 65 ప్రవచనములను మనం ఇంతవరకు చూచాము. ఇవన్నీ ఒక ఛాన్సు వలన అట్లు సంభవించాయా? అట్లు కానేకాదు. యేసు ఒక్కడు మాత్రమే పాతనిబంధన లోని 300 పైగా యున్న ప్రవచనాలను ఖచ్చితంగా

నెరవేర్చారు. ఆ నెరవేర్పు ఒక ఏక్సిడెంటు కాదు. సర్వజ్ఞానియైన దేవుడు ప్రవచనముల నెరవేర్పు ద్వారా తన్ను తాను మనకు బయలు పరచుకొన్నారు. ఆయన యేసుక్రీస్తు ద్వారా బయలుపరచుకొన్నారు.

ఆయన ప్రవచనములను నెరవేర్చు చున్నానని యేసు ఎరిగియుండెను. ఆయన పునరుత్థానుడైన తరువాత తన శిష్యులకిట్లు చెప్పెను. "మోషే ధర్మశాస్త్రములోను, ప్రవక్తల గ్రంధము లలోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడినవన్నియు నెరవేరవలెనని మీ యొద్ద ఉండినప్పుడు మీతో చెప్పిన మాటల నెరవేరినవని ఆయన వారితో చెప్పెను" (లూకా 24:44).

పాతనిబంధన ప్రవచనములు, అవి యేసుక్రీస్తులో నెరవేర్చబడక వందలాది సంవత్సరములకు ముందే చెప్పబడెను. ఏలయనగా ప్రవచనమును పలికించిన వాడు, దానిని నెరవేర్చినవాడు దేవుడే. "ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని, మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగా పలికిరి" (2 పేతురు 1:21).

* * * * *

# నీ పరిశుద్ధ పర్వతముమీద నివసింపదగిన వాడెవడు ?

ఈ భూమిపై మానవ జీవిత మనుగడ కొరకు ప్రాముఖ్యముగ ఆహారము, వస్త్రములు, నివాసములు ముఖ్య అవసరతలుగ యున్నవి. మానవులు గృహములు నిర్మించుకొనెదరు, రాజులు రాజ సౌధములలో నివసింతురు. పక్షులకు గూళ్లు, సింహములకు దట్టమైన అడవులలో బొరియలు, నక్కలకు కూడ బొరియలు నివాస యోగ్యములుగ యున్నవి. కీర్తనకారుడు యెహోవా నీగుడారములో అతిథిగా యుండదగిన వాడెవడు? నీ పరిశుద్ధపర్వతము మీద నివసింపదగిన వాడెవడు? అని యెహోవాను ప్రశ్నించు చున్నాడు(కీర్తనలు 15:1). మోషే నాయకత్వము ద్వారా ఇశ్రాయేలీయులు ఐగుప్తు దాసత్వము నుండి విడిపింప బడినపుడు దేవుని కొరకు ఒక పరిశు

ద్ధస్థలమును నిర్మించుటకు వారితో ఒడంబడికను చేసికొని వారి కాజ్ఞాపించెను. (నిర్గమ 25:8). దేవుడు వారి మధ్య నివసించునట్లు మనఃపూర్వకముగా కానుకలు యిచ్చుట ద్వారా పరిశుద్ధమందిరమును వారు నిర్మించిరి. (నిర్గమ 25:8; 35 అధ్యాయము) మందిరము యెహోవా తేజస్సు తో నిండెను (నిర్గమ 40:35). మందిరము యొుక్క బయటి ఆవరణములో జంతు బలివిషయమై ఒక యిత్తడి బలిపీఠము ఉండవలెను. యాజకులు మందిరములో ప్రవేశించక పూర్వము వారు కాళ్లు కడుగు కొనుటకై ఇత్తడి గంగాళ మొకటి యుండవలెను. మందిరము రెండు భాగములుగ యుండ వలెను. 1. బయటి ఆవరణము పరిశు ద్ధ స్థలములో ధూప వేదిక, ఏడు విభాగములు గల బంగారు ధూపార్తి, రొట్టె నుండుటకై ఒక బల్ల యుండవలెను. 2. లోపలి ఆవరణము ఇది అతిపరిశుద్ధ స్థలము. ఈ రెండు స్థలములను ఒక అడ్డ తెరతో విభాగింపవలెను. కరుణాపీఠము ఈ అతి పరిశుద్ధ స్థలములో ఉంచబడును. సంవత్సరమునకు ఒక సారి ప్రధాన యాజకుడు మాత్రమే తన కొరకు, ప్రజల కొరకు పాప ప్రాయశ్చిత్తము కొరకు దానిలో ప్రవేశించును .

**పర్వతముల ప్రాముఖ్యత :**

బైబిల్ గ్రంధము నందు కొండలు, పర్వతములు ప్రత్యేక స్థానము కలిగి యున్నవి. నోవహు కాలములో కలిగిన ఆ గొప్ప జలప్రళయము సమయములో నిర్మింపబడిన ఓడ అరారాతు పర్వతము ల పై ఆగినది . అబ్రహాము కుమా రుడైన ఇస్సాకును మోరియా పర్వతము పై బలిఈయుమని దేవుడు అబ్రహాముతో చెప్పెను. అది "యెహోవా యీరే" అని అనబడుచున్నది. హోరేబు పర్వతము పై నున్న ఒక మండుచున్న పొద దగ్గర దేవుడు మోషేకు ప్రత్యక్షమయ్యెను (నిర్గమ 3:2). ఇశ్రాయేలీయులకు సీనాయి పర్వతము పై పాత నిబంధన చట్టములు, పదిఆజ్ఞలుఈయబడెను. ఇశ్రాయేలీయులు యోర్దాను నది దాటి వాగ్దాన దేశములో ప్రవేశించిన వెంటనే యెహోషువ సీనాయి కొండపై దేవునికి బలిపీఠము కట్టెను. మోషే ఇశ్రాయేలీ యులకు వ్రాసియిచ్చిన ధర్మశాస్త్ర గ్రంధమును ఒక ప్రతిని అక్కడ ఆరాళ్ల మీద వ్రాయించెను. (యెహోషువ 8:30-35).

ఏలియా కర్మెలు పర్వతముపై 450 మంది బయలు ప్రవక్తలను యెహోవా దేవుని విషయములో సవాలు చేసెను. వారిని చంపెను (1రాజులు 8:20-40). హోరేబు కొండ పైనున్న ఒక గుహలో ఏలియా ప్రవక్తకు దేవుని ద్వారా సమకూర్చబడిన ఆహారము, నిప్పులపై కాల్చబడిన అప్పము తిని, నీళ్ల

బుడ్డిలో యున్న నీళ్లు త్రాగి బలము పొందెను. (1 రాజులు 19:20) దేవుని పర్వతమైన హోరేబునకు నడిచివెళ్లుటకు బలము పొందెను. కొండల తట్టు నాకన్ను లెత్తు చున్నాను. నాకు సహాయమెక్కడ నుండి వచ్చును అని దావీదు పాడుచున్నాడు (కీర్త 121:1).

మన ప్రభువును రక్షకుడునైనయేసు క్రీస్తు ఈ లోకములోనికి వచ్చుట ద్వారా ఆజ్ఞను నెరవేర్చి పాత ఆజ్ఞను కొట్టివేసి క్రొత్త ఆజ్ఞను గలిలయ పర్వతము మీదనుండి అనుగ్రహించెను. మత్తయి 5,6,7 అధ్యాయములలో మనము కొండ మీద ప్రసంగముగ వాటిని చదువుదుము. యేసు కొండ మీద రూపాంతరము పొందెను (మత్తయి 17:1,2, మార్కు 9:2; లూకా 9:28). యేసు కల్వరి కొండపై మన పాపముల విషయమై సిలువలో మరణించెను. యేసు దేహము రాతిలో తొలిపించిన క్రొత్త సమాధి యందుం చబడెను. (మత్తయి 27:59; మార్కు 15:46; లూకా 23:53; యోహాను 19:40). యేసు ఒలీవల కొండ నుండి పరలోకమునకు ఆరోహణుడయ్యెను (అపో.కా. 1:12). పర్వతములతో ఆవరింపబడిన పరిశుద్ధ నగరమైన యెరూషలేములో పెంతెకొస్తు దినమున సంఘము స్థాపింపబడెను.

**సంఘారంభము:**

బైబిలు యందలి ప్రాముఖ్యమైన చరిత్ర సంఘటన లన్నియు ఉన్నత స్థలములైన కొండలు, పర్వతముల పైననే జరిగెను. క్రీస్తు పూర్వము 700 సం॥లో ప్రవక్తయైన యెషయ ఈ విధంగ ప్రవచించెను. "అంత్యదినములలో పర్వతములపైన యెహోవా మందిర పర్వతము, పర్వత శిఖరమున స్థిర పరచబడి కొండల కంటె ఎత్తుగా ఎత్తబడును ప్రవాహము వచ్చినట్లు సమస్త అన్యజనులు దానిలోనికి వచ్చెదరు యాకోబు దేవుని మందిరమునకు, యెహోవా పర్వతమునకు మనము వెళ్లుదము రండి అని చెప్పుకొందురు. ఆయన మధ్య వర్తియై అన్యజనులకు న్యాయము తీర్చును" (యెషయ 2:2-4). దేవుని మందిరము అనగా జీవము గల దేవుని సంఘములో యెట్లు ప్రవర్తింప వలెనో మనకు తెలియును. ఈ సంఘము యెరూషలేములో పెంతుకోస్తు దినమున ప్రారంభింపబడెను (1 తిమోతి 1:15). సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి, సమస్తము పైన ఆయనను సంఘమునకు శిరస్సుగా యుంచెను. (ఎఫెసీ 1:22). క్రీస్తు సంఘమునకు శిరస్సయి యుండులాగున పురుషుడు భార్యకు శిరస్సయి యున్నాడు (ఎఫెసి 5:22). యేసు దేవునికుమారుడని నమ్మి, పాపముల విషయమై పశ్చాత్తాపపడి, యేసును రక్షకునిగ ఒప్పుకొని బాప్తిస్మము

యేసును రక్షకునిగ ఒప్పుకొని బాప్తిస్మము తీసికొనవలెనని పేతురు పెంతుకోస్తు దినమున మొదటి సువార్తను ప్రకటించెను. ఆ మొదటి సువార్త ప్రసంగము వినిన యూదులలో పదహారు తెగలలోని వారు యేసును రక్షకునిగ అంగీకరించి వారి పాపక్షమాణనిమిత్తము ఆదినమున మూడువేల మంది యేసులో బాప్తిస్మము పొందిరి. వారు దేవుని మందిరములో ప్రవేశించిరి. అన్యజనాంగములోనుండి యేసులో బాప్తిస్మము పొందిరి. వారు దేవుని మందిరములో ప్రవేశించిరి. అన్యజనాం గములో నుండి కొర్నేలి, అతని కుటుంబ సభ్యులు మొదట దేవుని బిడ్డలుగ చేరిరి (అ.కా. 10 అధ్యా). అపొస్తలుడైన పౌలు అన్యజనులకు సువార్త బోధించి దేవుని మందిరమునకు వారిని చేర్చుటకు యేర్పరచబడెను. దేవుని పరిశుద్ధపర్వతమునకు లేక దేవుని మందిరమునకు యూదులు, అన్యజనాంగములు తరలి వచ్చుచుండిరి.

**గొప్ప అజ్ఞ :**

యేసు సమరయ, యూదయ, గలిలయ ప్రాంతముల యందంతటను దేవుని వాక్యము బోధించుచువారికి నేర్పుచుండెను. ఆయన పరలోకమునకు ఆరోహణుడై వెళ్లక పూర్వము ఆయన శిష్యుల కీ విధముగ ఆజ్ఞాపించెను. "మీరు సర్వలోకమునకు వెళ్లిసువార్త ప్రకటించి సమస్త జనులను శిష్యులుగా చేయుడి తండ్రి యొుక్కయు, కుమారుని యొుక్కయు. పరిశుద్ధాత్మ యొుక్కయు నామములోనికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటి నన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి . ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడా యున్నానని వారితో చెప్పెను (మత్తయి 28:19-20). క్రొత్త నిబంధన ద్వారా వాక్యము మనకు బోధింపబడుచున్నది.

**యెహోవా గుడారములో......**

యెహోవా గుడారములో అతిథిగా యుండదగిన వాడెవడు ? ఆయన పరిశుద్ధ పర్వతముపై నివసింపదగిన వాడెవడు?అని కీర్తనా కారుడు యెహోవా దేవుని అడుగుచున్నాడు (కీర్త 15:1). పరిశుద్ధ పర్వతము లేక పరిశుద్ధ సంఘములోనికి ప్రవేశించుటలేక నివసించుట కొరకు వినుట ద్వారాను, నమ్ముట ద్వారాను, పాపముల విషయమై పశ్చాత్తాపపడుట ద్వారాను, యేసు క్రీస్తు దేవుని కుమారుడని నమ్మి, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుట ద్వారాను మనము ప్రవేశించగలము (అ.కా. 2:47). ఈ ప్రశ్నకు జవాబులు ఈ క్రింది ఈయబడిన కొన్ని వాక్యభాగముల ద్వారా గ్రహించ గలము 1)

నీతిగజీవించుట : యోబువలె నీతిమంతునిగ పరిశుద్ధునిగా జీవించి పాపమును ద్వేషించు వానిగ, దేవుని యందు భయభక్తులు గలవానిగ యుండ వలెను. పాపమును ద్వేషించిపవిత్రునిగ యుండవలెను. దేవుడు పాపమును అసహ్యించు కొనును. యోబు వలె పాపమును ద్వేషించు వారముగ యుండ వలెను. (2) నీతి గలిగి జీవించాలి. యెహోవా మార్గములు చక్కనివి. నీతి మంతులు దాని ననుసరించి నడచుకొందురు. తిరుగు బాటు చేయువారి దారికి అది అడ్డము గనుక వారు తొట్రిల్లుదురు. (హోషేయ 4:9) 3). యదార్ధ హృదయము కలిగి యుండిఎల్లప్పుడును యదార్థము పలుక వలెను అబద్ధికులుగ యుండరాదు. తమ పొరుగు వారితో యెల్లప్పుడు యదార్థమే పలుక వలెను. మనము ఒక్కరికొకరము అవయవ ములమై యున్నాము గనుక మీరు అబద్ధమాడుట మాని ప్రతివాడు తన పొరుగు వానితో సత్యమే మాట్లాడ వలెను (ఎఫెసి 4:25). 4) నాలుక మన అవయవములలో ఉంచబడిన పాప ప్రపంచమై సర్వ శరీరమునకు మాలిన్యము కలుగజేయును. ప్రకృతి చక్రమునకు చిచ్చు పెట్టుచు అది నరకము చేత చిచ్చు పెట్ట బడును. నాలుకను అదుపులో పెట్టుటను గూర్చి యాకోబు వివరించెను.(యాకోబు 3:3-12 ) మత్తయి 12:23-37). 5) గౌరవము పొందదగిన వ్యక్తి దేవునిని ఎరుగని వ్యక్తులతో సాంగత్యము చేయడు. పాపుల మార్గమున నిలువక అపహాసకులు కూర్చుండుచోటను కూర్చుండడు. (కీర్త. 1:1). అతడు దేవుని బిడ్డలైన క్రైస్తవులుతోనే సహవాసము చేయును. పరిశుద్ధులతో సమాజముగ కూడుట మానడు (హెబ్రీ 10:25). 6) దేవునికి భయపడువారిని అతడు గౌరవించును దైవసేవకులను గౌరవించును (1తిమోతి 5:12,13; రోమా 12:10; 1 పేతురు 2:17). 7) అతడు ప్రమాణముచేసి మాటతప్పడు . హన్నా తన కుమారుడైన సమూయేలును దేవుని సేవ కొరకు సమర్పించుకొందునని దేవునితో ఒప్పందము చేసెను. ఆమె దేవునితో చేసిన వాగ్దానమును నిలువబెట్టుకొనెను (సమూయేలు 1:11; న్యాయాధిపతులు 11:20; 2 కొరింధి 1-17:18). 8) అతడు ధనద్రవ్యమును బుద్ధిహీనముగ ఖర్చు చేయడు. జ్ఞానయుక్తముగ ఖర్చు చేయును. దేవుని సేవకొరకు ఇచ్చును. అవసరతలలో యున్న వారికి సహాయము చేయును 9) అమాయకులైన వారి యొద్దనుండి బహుమానములు స్వీకరించడు. అమాయకులను నిందించడు. దుష్టుడైన అహాబురాజు యిద్దరు సాక్షుల అబద్ధసాక్షములను బట్టి నాబోతును చంపి అతని ద్రాక్షతోటను స్వాధీనము చేసికొనెను. (1రాజు 21:1,16). యేసు ప్రభువు ప్రధాన యాజకుని యెదుట విచారింపబడుచుండగ అనేకులు ఆయన మీద అబద్ధసాక్ష్యములు చెప్పిరి కాని

వారి సాక్ష్యములు ఒకదానికొకటి సరిపడలేదు (మార్కు 14:56).

దావీదు వలె మనము మన దేవుని వాక్యము విని,దానినిజీవిత కాలమంతయును యెహెూవా మందిరమందులో నివసింపగోరవలెను(కీర్త,23:6).హృదయ పూర్వకముగ నమ్మి, పాపముల విషయమై పశ్చాత్తాప పడి, యేసు దేవుని కుమారుడని ఒప్పుకొని, పాప క్షమాపణ కొరకు బాప్తిస్మము పొందవలెను.అట్టివారిని దేవుడు ఆయన కుటుంబ సభ్యులుగ, లేక సంఘసభ్యులుగ వారిని అంగీకరించును. దావీదు యిచ్చిన పరిపూర్ణమైన సలహాలను మన జీవిత కాలమంతయును పాటించుచు విశ్వాసముతో జీవించిన యెడల దేవుడు మనకునిత్యజీవమును అనుగ్రహించును.

- కవిత గూటం

## కాలేబు కొండ పైనే ఎందుకు జీవించాడు ?

(Why Caleb Lived on a Mountain)

కొండపైనున్న నివేశన స్థలము బహుఖరీదైనది, కొండపై నుండి దిగువనున్న పట్టణాన్ని చూస్తు యుండడం ఆహ్లాదకరం. కాలేబు చాల కాలము క్రిందట ఒక కొండను ఎంచుకొని అక్కడ నివాసము చేసాడు. అతనికి దాన్ననుగ్రహించిన భూస్వామి దేవుడే. వేలకొలది కొండలు ఆయనవే (కీర్త 50:10). కాలేబు యొక్క మిత్రులు పచ్చటిమైదానములను, కట్టబడియున్న యిండ్లను ఎంచుకొన్నారు. గాని కాలేబు తన భవిష్యత్తు కొరకు పైకి చూచాడు.

ఇశ్రాయేలీయులు అరణ్యములో ప్రయాణం చేస్తూ కానాను దేశ సరిహద్దుకు చేరుకొన్నారు. ఆ దేశమును వేగుచూచుటకు కొందరిని పంపుమని దేవుడు తన దాసుని ఆజ్ఞాపించారు. కానానును వేగు చూచుటకు మోషే పంపిన 12 మంది కూడ ఆ దేశము పాలు తేనెలు ప్రవహించు దేశమనే సమాచారాన్ని తెచ్చారు. ఇద్దరేసి మోయ గలిగినంత పెద్ద ద్రాక్ష పండ్ల గెలలను వారు చూచారు, కొన్ని పండ్లను మచ్చుకు అక్కడ నుండి తెచ్చారు.

వేగుచూచిన వారిలో ఎక్కువ మంది ఆదేశస్థులు ఉన్నత దేహులు, వారి యెదుట మేము మిడతలవలె యుంటిమన్నారు. అయితే వేగులవారిలో

ఇద్దరు యెహోషువ, కాలేబులు "మనము నిశ్చయముగా దాని స్వాధీన పరచుకొందుము; దానిజయించుటకు మనకు శక్తి చాలునని" చెప్పారు (సంఖ్యా13:30). ఆ 12 మంది వేగులవారిని దేవుడెందుకు పంపారో గమనించుము. వారు కనాను దేశమును సంచరించి , చూచుటకు పంపబడ్డారు. దానిని దేవుడు ఇశ్రాయులీయులకు ఇచ్చుచున్నాడు. వారు నిజానికి ఆ దేశమును స్వాధీన పరచుకొందురో లేదో నిర్ధారించుటకు పంపబడలేదు. అది అప్పటికే నిర్ధారించబడింది. అబ్రహాము దినములనుండి దానిని వారికిత్తునని దేవుడు వాగ్దానము చేసిన ఆదేశాన్ని సంచరించి చూచుటకు మాత్రమే వారు పంపబడ్డారు.

వేగులవారిచ్చిన రెండు రకములైన సమాచారములలో దేనిని అంగీకరించాలో ఇశ్రాయేలీయులే నిశ్చయించుకోవాలి. అయితే కాలేబు, యెహోషువాల యొక్క విశ్వాసాన్ని ఇశ్రాయేలీయులు ఎట్లు బహూకరించదలచారు ? "ఆ సర్వ సమాజము వాళ్లను రాళ్లతో కొట్టి చంపవలెననుకొన్నారు" గాని దేవుని మహిమ యొక్క ప్రత్యక్షత వలన వారు నివారించబడిరి (సంఖ్యా 14:10). విశ్వాసరహితులైన ఆ ప్రజలు అరణ్యములో నలుబది సంవత్సరముల మట్టుకు తిరుగు లాడుటకు శపించబడిరి. మరియు మోషే, యెహోషువ, కాలేబులు మినహా, ఇరువది సంవత్సరముల పైబడిన వారందరు అరణ్యములో కూలిరి.

చివరిగా, యెహోషువ క్రొత్త తరము వారిని యోర్దాను అవతలికి నడిపించి అనేక యుద్ధములు జయించాడు, వాగ్దాన దేశములో ప్రవేశించి ప్రజలు తమతమ స్వాస్థ్యమును పొందే సమయము ఆసన్న మాయెను. అప్పటికే 45 సంవత్సరములు గతించి పోయెను. అయితే కాలేబు తాను చూచిన ఒక కొండను గూర్చి ఆలోచించుచునే యున్నాడు. అతడు హెబ్రోనను ప్రదేశము తనకు కావాలను కొన్నాడు (యెహోషు 14:12-14). వాగ్దాన దేశమును తాను స్వతంత్రించుకొనే సమయం వచ్చేసింది. ఇప్పుడతడు 85 సంవత్సరములవాడు ! వాగ్దాన దేశములో కాలేబు ఆ ప్రదేశాన్ని ఎందుకు ఎంచుకొన్నాడు?

**కాలేబ ుసులభమార్గాన్ని ఎంచుకొనుటకు నిరాకరించాడు:**

కాలేబు సులభమార్గాన్ని నిరాకరించి కొండపైనివానము చేయుటకు ఎంచుకొన్నాడు. తేలికయైన పద్ధతిని అతడు ఎంచుకొనలేదు, మరింకెవరో జయించి దానిని తన కియ్యాలని అతడు కోరలేదు. ఆ కొండ ప్రదేశము ప్రాకారము గల గొప్ప పట్టణములును, బలాఢ్యులైన మనుష్యులతో నిండియుం డెను. అయినను యివి యేమీ కాలేబుకు అడ్డు రాలేదు.

ఆ కొండ ప్రదేశము తన కుటుంబస్వాస్థ్యముగా యుండాలని అతడు కోరుకొన్నాడు.

ఇరుకు మార్గమున పయనిస్తు నిలకడగా యుండాలంటే మనం కొంత కష్టపడాలి (లూకా 13:24). గాని అది పరలోకమునకు నడిపిస్తాది (మత్త 7:13-14). బాప్తిస్మమిచ్చు యోహాను నన్నటి నారబట్టలు ధరించలేదు, రాజభవనములో నివసింప లేదు గాని యేసు ప్రభువతనిని గొప్పగా కొనియాడారు (మత్త 11:11). యేసు ప్రభువు శోక మార్గమును (Via Dolorasa) సిలువ మార్గమును ఎంచుకొన్నారు గాని ఆయన పాపమును, సాతానును, సమాధిని జయించారు. అపొ.పౌలు "ప్రయాసము తోనుకష్టములతోను తరుచుగా జాగరణములతోను, ఆకలి దప్పులతోను, తరుచుగా ఉపవాసముల తోను, చలితోను, దిగంబరత్వముతోను "యున్నాడు (2 కొరి 11:27). అయినను అతడు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సువార్తికుడు. సులభ మార్గమున పయనించుట వలన నదులు వంకరులు తిరుగును. ప్రజలు వక్ర మార్గస్థులగుదురు (ఫిలిప్పీ 2:15; అపొ.కా. 2:40). కండలు పెరగాలంటే బండలు ఎత్తాలి. "ఏకష్టము చేసినను లాభమే కలుగును. వట్టి మాటలు లేమిడికికారణములు" (సామె 14:23). కాలేబు వట్టిమాటలాడు వారిని నమ్మలేదు : అంతా మంచికే జరుగును. లేదా అంతా చెడుగుకే జరుగుననుకొనే ప్రజలున్నారు. అంతా చెడుగే యని చెప్పే వారిమాటలను కాలేబు వినదలచు కోలేదు . ఓడిపోతామన్నవారి తరములో అతడు నెగ్గేవాడు. కాదు కాదు అనే వారి మధ్య అవును అవుననే వాడతడు. మిగతా వేగుల వారి వలె అతడును పయనిం చాడు, వారు చూచిన పట్టణములను, ప్రాకారములను, బలాఢ్యులను అతడును చూచాడు. గాని అతడు ఇంకా ఎక్కువ చూచాడు. కాలేబు దేవుని చూచాడు ! మిగతా వారు బలాఢ్యులను బట్టి దేవుని చూడలేకపోయారు. కాలేబు దేవుని బట్టి బలాఢ్యులను చూడలేక పోయాడు.

వేగు చూడడానికి వెళ్లుటకు ముందు పదిమంది వేగులవారు ఆరోగ్యకరమైన విశ్వాసాన్నే కలిగియుం డిరి. గాని కానాను వారిమధ్య వారిలో మిడతల తత్వము ఏలాగో ఉద్భవింపచేసింది (సంఖ్యా 13:33). అది అంటురోగము, ఏలయనగా వారి మాట విన్నావారి గుండెలు కరిగి పోయాయి. "మన వల్ల కాదు, కనానీయులు బలాఢ్యులు అంటూనే వారుండిపోయారు. అయితే "యిది దేవుని వల్ల అవును, కనానీయులు నిలబడలేరు"అని కాలేబు తలంచాడు.

దేవుడు ఐగుప్తీయులను ఓడించారనీ, ఎర్రసముద్రమును రెండు

పాయలుగా చీల్చారనీ, మన్నా నిచ్చారనీ, బండనుండి నీళ్లను వారికి తప్పించారనీ, మొదలగు సంగతులన్నీ వారు మరచి పోయారు. గాని కాలేబు జ్ఞాపకముంచుకొన్నాడు. అంతా మన మంచికే అనుకొన్నాడు. తన రిపోర్టులో దేవుడిని నాలుగుసార్లు జ్ఞాపకం చేసాడు (సంఖ్యా 14:6-12).

ఆశావాహులు (Optimists) అవకాశాల కొరకు తరుణాల కొరకు చూస్తారు . నిరాశావహులు (Pessimists)నవంన్యలం, అభ్యంతరములు, ప్రమాదములను తలెత్తుతారు. ఆశావాహులు విశ్వాసము చొప్పున నడుచుకొనుటకు ప్రయత్నిస్తారు. నిరాశావాహులు వెలిచూపువలన పయనిస్తారు (2 కొరింథీ 5:7).

నిరాశావాహుడు ప్రతి తరుణంలోను కష్టాలను కనుగొంటాడు, ఆశావాహుడైతే ప్రతి కష్టములోను తరుణాన్ని కనుగొంటాడు, మనం ఆశావాహక దృక్పథం కలిగి, విశ్వానము ద్వారా దేవుని పై ఆధారపడాలని దేవుని వాక్యం మనలను ప్రోత్సహించుచున్నది. దేవుడు మన పక్షమున యుంటే అసాధ్యమైనది యేదీ లేదని యేసు బోధించారు (మార్కు 9:23;10:27). క్రీస్తు ద్వారా నేను సమస్తమును చేయగలనని పౌలు తలంచాడు (ఫిలిప్పీ 4:13). **కాలేబు పూర్తిగా దేవునిపైనే ఆధారపడ్డాడు.** మిగతావారి వలె గాక కాలేబు తన విశ్వాసాన్నంతా దేవుని పైనే యుంచాడు. . అతడు పూర్తిగా దేవుని వెంబడించాడు (ద్వితీ 1:36; యెహోషు 14:8-10). తనలో యున్న ప్రతి అణువు ప్రతి నరము, ప్రతి కండరము దేవునికే చెందినది (కీర్త 119:145).

మనం అనిశ్చయంగా యుండ డానికి యేసు కల్వరిలో తన రక్తాన్ని చిందిచలేదు ( యోహాను 6:27; ఫిలిప్పీ 2:12-13; హెబ్రీ 2:3; 4:11; 2 పేతురు 1:10). మనం నులివెచ్చగాయుండ రాదు (ప్రక 3:16). స్తెఫను యింటివారు "పరిశు ద్ధులకు పరిచర్య చేయుటకు తమ్మును తాము అప్పగించుకొని యున్నారు" (1 కొరింథీ 16:15). మరియు మాసిదోనియ వారు మొదట ప్రభువునకు తమ్మును తామే అప్పగించుకొన్నారు (2 కొరింథీ 8:5).

**పౌలు ఇట్లు వ్రాసాడు :**

"నీ అభివృద్ధి అందరికి తేటగా కనబడు నిమిత్తము వీటిని మనస్కరిం చుము, వీటి యందే సాధకము చేసికొను ము, నిన్ను గూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్త కలిగియుండుము. వీటిలోనిలకడగా యుండుము; నీవీలాగు చేసి నిన్నును నీ బోధవినువారిని రక్షించు కొందువు" (1 తిమో 4:4:15-16). దేవుని బిడ్డలు సత్ క్రియలయందాసక్తిగల ప్రత్యేక

ప్రజలు (తీతు 2:14).

**కాలేబు గతాన్ని గూర్చి వ్యసన పడలేదు :**

వేగుచూడడానికి వెళ్లిన వారిలో పదిమంది పిరికి పందలు గనుక విజయం కొరకు ధైర్యశాలులు నలువది సంవత్సరములు వేచి యుండవలసి వచ్చినది. వాగ్దాన దేశములో ఇశ్రాయేలీయుల చివరికి ప్రవేశించు సరికి కాలేబు వృద్ధుడై పోయాడు. వ్యర్ధపరచబడిన సమయాన్ని గూర్చి అతడు బాధపడ వచ్చు. గాని అతడు తన నిరీక్షణను కోల్పోలేదు. అతడు వెనుకకు గాక ముందుకే చూచాడు. తన కొండను స్వాధీనపరచుకొన్నాడు.

ఒక్కోసారి వెనుకకు చూస్తే కొంత విలువ యున్నది, నిజమే. ఇదే ప్రజలకు కొన్నాళ్ల తరువాత మోషే యిట్లు చెప్పాడు : "మరియు నీవు ఆయన ఆజ్ఞలను గైకొందువో లేదో నిన్ను శోధించి, నీ హృదయములో నున్నది తెలుసుకొనుటకునిన్ను అణచు నిమిత్తమును అరణ్యము లో ఈ నలుబది సంవత్సరములు నీ దేవుడైన యెహెూవా నిన్ను నడి పించినమార్గ మంతటిని జ్ఞాపకముంచుకొనుము" (ద్వితీ 8:2).

ప్రభురాత్రిభోజనము నాచరించు నపుడు వెనుకకు తిరిగి క్రీస్తు యొక్క మరణాన్ని జ్ఞాపకముంచు కొంటాము గాని భవిష్యత్తులో ఆయన రాకకొరకు ఎదురు చూస్తాము (1కొరింధి 11:24). మనం వెనుకకే చూస్తూ ముందుకు చూడలేకపోతే దేవునికి అవిధేయుల మవుతాము (ఫిలిప్పీ 3:13,14). వెనుకకు చూస్తే వచ్చే ప్రమాదమును గూర్చి యేసు ఇట్లు చెప్పారు : "నాగటి మీద చెయ్యి పెట్టి వెనుక తట్టు చూచు వాడెవడు దేవుని రాజ్యమునకు పాత్రుడు కాడు" (లూకా 9:62). 2 తిమోతి 4:10; హెబ్రీ 10:38; 2 పేతురు 2:20-22 కూడ చూడుము . అపో.పౌలు ఇట్లు చెప్పాడు : "మనము కూడ ప్రతి భారమును సుళువుగా చిక్కుల బెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాపమునకు కర్తయు, దానిని కొనసాగించు వాడునైన యేసు వైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తన యెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి సిలువను సహించి దేవుని సింహాసనము యొక్క కుడిపార్శ్వమున ఆసీనుడై యున్నాడు " (హెబ్రీ 12:1-2).

కాలేబు చివరకు వాగ్దాన దేశములో ప్రవేశించి కొండపై జీవించాడు, ఏలయనగా అంతకన్నా తక్కువకు అతడు రాజీపడ లేదు. అంతకన్నా శ్రేష్టమైన వాగ్దాన దేశములో యేసుప్రభువు పాలించుచున్నారు. అది వరలోకం. మనం కూడా ఆవాగ్దాన దేశమును స్వాతంత్రించుకొనుటకు ప్రయత్నించుదాం !

– ఎలెన్ వెబ్‌స్టర్

# రక్షణను గురించి నీవు తెలుసికొనవలసిన మూడు విషయాలు

**(Three Things You Should know about Salvation)**

నీవు రక్షింపబడగలవని మొదటిగా నీవు తెలుసుకొనవలెను. నీవు రక్షింపబడవలెనని దేవుని కోరిక(2 పేతురు 3:9). ప్రతీ మానవుని కోసం క్రీస్తు మరణించాడు (హెబ్రీ 2:9). ప్రతీ వ్యక్తికి సువార్త ప్రకటించవలసిఉంది.(మార్కు 16:15) ఎందుకు? ఎందుకనగా ప్రతి వ్యక్తి రక్షింపబడగలుగునట్లు సువార్త సందేశమును నీవు అర్థం చేసు కొని నమ్మాలి. నీ గత పాపముల నిమిత్తం పశ్చత్తాపం పడాలి. యేసుక్రీస్తునందు నీ విశ్వాసం ఒప్పుకొని బాప్తిస్మము పొందాలి (అపొ॥కా॥ 2:38). సువార్తకు విధేయత చూపించకుండా ఎవరూ ఆటంక పరచలేరు,సాతానుడు కూడా. నీవు రక్షింప బడతావు.

రెండవదిగా నీ రక్షణను నీవు పోగొట్టు కొంటావని తెలుసుకోవాలి. "ఎవడైనను నా యందు నిలిచియుండని యెడలవాడు తీగెవవలె బయట పారవేయబడి యెండిపోవును; మనుష్యులు అట్టివాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవికాలిపోవును(యోహాను 15:6)అని యేసు ప్రభు చెప్పారు." కడవరి దినములలో కొందరు విశ్వాస భ్రష్టులగుదురు"అని పౌలు చెప్పుచున్నాడు.(1తిమోతి 4:1)

" జయించువాడు ఆలాగున తెల్లని వస్త్రములను ధరించుకొనును; జీవ గ్రంథములోనుండి అతని పేరెంత మాత్రమును తుడుపుపెట్టబడదు" (ప్రక 3:5)అని యేసుప్రభువు చెప్పి నట్లు యోహాను రాసాడు. నీవు ఆలా జీవించనట్లయితే నీరక్షణను పోగొట్టుకొంటావు.

మూడవదిగా నీరక్షణను నీవు భీమాచేయవచ్చని తెలిసికోవాలి.నీవు దానిని పోగొట్టుకొననవస రం లేదు,నీవు దానినిపోగొట్టుకొన కుండా దానినిభీమా చేయుటకు చర్య తీసుకొనవచ్చు.అది ఎలాగో పేతురు మనకు చెబుతున్నాడు."మీవిశ్వాసము నందు సద్గుణమును సద్గుణమునందు,జ్ఞానమును జ్ఞానమునందు,ఆశానిగ్రహమును,ఆశానిగ్రహము నందు,సహనమును సహవాసమునందు,భక్తిని,భక్తియందు,సహోదరప్రేమను సహోదరప్రేమయందు,దయను అమర్చుకొనుడి.ఇవి మీకు కలిగి విస్తరించిన యెడల అవి... మిమ్మును సోమరులైనను,నిష్ఫలులైనను కాకుండా చేయును.సహోదరులారా! మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడి. మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడును తొట్రిల్లరు"(2 పేతురు1:5-10).నీవు రక్షింపబడగలవు,అప్పుడు నీరక్షణతో రెండింటిలో ఒకటి చేయగలవు.దానిని పోగొట్టుకొనగలవు లేదా భీమాచేసికొనగలవు.దేవుడు నీవు రక్షింపబడాలని కోరుతున్నారు. నేను కూడా అదే కోరుతున్నా.

-జేక్ హేరిమన్

# 2011 క్రొత్త సంవత్సర కేలండర్లు

క్రొత్త సంవత్సర కేలండర్లు ఇప్పుడు మావద్ద లభించు మన్నవి. ఆకర్షణీయమైన రంగులలో, ఖరీదైన ఆర్ట్ పేపరు పై ముద్రించబడియున్నది.

ఒక్కో పేజీకి ఒక్కో నెల మాత్రమే. ప్రతి పేజీలోను దేవుని గ్రంధములో నుండి ఒక లేఖన భాగం !

కేలండర్ ఒక్కొక్కటి 15/- రూ॥లు మాత్రమే! 10 కేలండర్లకు 120/- రూ॥లు. పోస్టేజీ అదనం. మీ కుటుంబానికి, మిత్రులకు, స్థానిక సంఘాలకుఉపయోగపడును. ఇప్పుడే మీ ఆర్డరు పంపండి.


**Satya Vani**

7-9-35, సాంబమూర్తి వీధి

కాకినాడ - 533 004

**Ph:0884 - 2363722**


---

**గమనిక ::**

**సత్యవాణి T.V. కార్యక్రమములను**
**ప్రతి బుధ, వారము సాయంత్రం 6:30 గంటలకు**
**రక్షణ ఛానల్ లోను, శనివారం ఉదయం 8 గంటలకు**
**ఆరాధన ఛానల్ లోను, సాయంత్రము 7 గంటలకు**
**UCC. ఛానల్ లోను, మరియు ఆదివారం సాయంత్రం**
**6:00 గంటలకు శుభవార్త ఛానల్‌లోను చూడండి.**

సత్యవాక్కు మాస పత్రిక కావాలంటే
సంవత్సరమునకు 50/- రూ॥లు చెల్లించవలెను

# దేవుడు మనలను ప్రేమించు చున్నాడు

## God Loves And Saves Us

- Paul Tustin

**మనమందరము పాపము చేసిన వారమే.రోమా 3:22-26**

పాపము వలన వచ్చు జీతము మరణము.రోమా 6:19-23.

**దేవుని ప్రేమ వధకము: అపొ.కా. 10:34-43.**

ఎవడును నశింపవలెనని దేవుడు ఇచ్ఛయించుటలేదు. 2 పేతురు 3:9

మనకొరకు మరణించుటకు దేవుడు తనకుమారుని యిచ్చారు.యోహాను 3:16, రోమా 10:17

యేసునందు విశ్వాసముంచు వారందరినీ దేవుడు రక్షించును.

**దేవుడు అంగీకరించు విశ్వాసము: మత్తయి 7:21-23**

దేవుని వాక్యమును, సువార్తను విశ్వాసించాలి. 1కొరింధి 15:1-5

యేసుమన పాపముల విషయమై చనిపోయారని విశ్వసించాలి.రోమా 3:25

ప్రభువైన యేసుకు విధేయత చూపాలి.రోమా 10:9,10; మత్తయి 28:19.

**విశ్వాసులు పాపముల విషయమై మారుమనస్సు పొందాలి:**

తమ పాపముల విషయమై దు:ఖించాలి. 2కొరింధి7:10

యేసును వెంబడించుటకు నిశ్చయించుకోవాలి. మత్తయి 21:28:32.

**విశ్వాసులు బాప్తిస్మము పొందినప్పుడు: రోమా6:1-11**

దేవుడు వారిని క్రీస్తునందు చేర్చును.యేసురక్తములో వారినికడుగును.ప్రక1:5.

వారిపాపములనుక్షమియించును. క్రొత్తజన్మ,అపొ.కా. 2:38 కొలస్స2:11-13; రోమా 6:4-7.

పరిశుద్ధాత్మ వరమునను గ్రహించును.అపొ. కా. 5:32.

మనము దేవుని వలన పుట్టినవారము,ఆయన బిడ్డలము. గలతీ 3:26; 4:6.

దేవుడు మనలను క్రీస్తుశరీరముతో ఆయన సంఘముతో చేర్చును. అపొ.కా. 2.47.

**విశ్వాసులు తమ విశ్వాసమును కాపాడుకోవాలి:**

హెబ్రీ 3:12-14;10:39

- పాల్ టస్టిన్

# మీ కొక గొప్ప సదవకాశం

సత్యవాణి ద్వారా ప్రచురింపబడిన అత్యంత విలువైన పుస్తకములు 15 రకములు ఇప్పుడు లభ్యమగుచున్నవి. వాటి నికర మూల్యము 500 రూ॥లు అగును. గాని మీరు 85/- రూ॥లు మాత్రమే. మాకు M.O పంపి వాటిని ఉచితముగా పొందవచ్చును. బైబిలు విద్యార్థులకు,బోధకులకు,తర్ఫీతుశాలలకు యిది గొప్ప సదవకాశం. ఈ రోజే మాకు వ్రాయండి. M.O పంపించి పుస్తకములను పొందండి. మీ యింటిలో మినీ లైబ్రరీని స్థాపించండి.


## *Satya Vani*

# 7-9-35, Sambamurty Street,
Kakinada- 533 004. Ph: 0884 - 2363722



**RNI Regd. No. 6997/98**
**Postal Regd. No. AP/KD-02/2009-2011**


**To**


From:

**SATYA VAKKU**

**P.O. Box 80, Kakinada - 533 001**



Edited & Published by Joshua Gootam. Printed by him at Satya Vani Publications, Sambamurthy St., Kakinada - 533 004